## సచివాలయాల్లో విధులు సరళంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**భీమవరం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని సచివాలయాల్లో విధులను సరళంగా నిర్వహించేందుకు అనుగుణంగా పని సర్దుబాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సచివాలయ సిబ్బంది రేష్నలైజేషన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్‌మాట్లాడుతూ కొన్ని మండలాల్లోని సచివాలయాల్లోని సిబ్బంది ఇటీవల జరిగిన బదిలీల కారణంగా తగ్గడం జరిగిందన్నారు జరిగిందన్నారు. సంబంధిత సచివాలయాలను గుర్తించి విధులను సరళంగా నిర్వహించేందుకు అనుగుణంగా మరియొక సచివాలయం నుండి పని సర్దుబాటు కింద అవసరమైన ఉద్యోగులను తాత్కాలికంగా కేటాయించాలన్నారు. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులు జాబితాలను సిద్ధం చేసుకుని, సిబ్బంది కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి, భీమవరం ఇంచార్జ్ డిఎల్డివో కె.వాణి, తదితరులు పాల్గొన్నారు.

17వ
నేటి దినపత్రిక
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,12 అక్టోబర్ 2023

## త్వరలో జైలు నుండి
# చంద్రబాబు విడుదల

**- మాజీ మంత్రి పితాని**

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయి చారని, అన్నింటినీ జయించి జైలు నుండి త్వరలో బయటకు వస్తారని మాజీ మంత్రి పితాని సత్య నారాయణ అన్నారు. స్థానిక అంబేద్కర్‌సెంటర్లో చంద్ర బాబు అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న దీక్షలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు, లోకేష్‌లపై కేసులు పెట్టింది అన్నారు. 31వ రోజు దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడు. నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమండలం తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ నాయకులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ సంఘీభావదీక్షలోపాల్గొన్నారు. పార్లమెంట్ శెట్టిబలిజ సాధికారఅధ్యక్షుడు కడలి మోహన్,ఎంపీటీసీ శీలం హరికృష్ణ, గుత్తుల రాధాకృష్ణ, దొంగ శ్రీరామచంద్రు డు, తంగెళ్ళ నాగేశ్వరరావు, గుబ్బల హరిచంద్ర, గుబ్బల లక్ష్మణ్, పెచ్చెట్టి ఏడుకొండలు,శీలబోయిన హరికృష్ణ, గుబ్బల శ్రీను, కడలి మాసేన్ రావు కౌరు వెంకటశెట్టి, కుడిపూడి వెంకటరావు, వేంద్ర బాలకృష్ణ, కంకటాల శ్రీనివాస్, దొంగ సత్యనారాయణ, కౌరు నందికేశ్వరరావు, కడలి నాగేశ్వరరావు, కోడేసత్యనారా యణ,వేంద్ర హనుమంత రావు, కౌరి ఏసు రాజు, చింతపల్లి వెంకటరావు, దండుపోయిన నాగేశ్వరరావు, దొంగ మురళి, గుబ్బల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## యువతిపై యాసిడ్ దాడి కేసులో
# ముగ్గురికి జీవిత ఖైదు

- ఏలూరు స్పెషల్ కోర్టు సంచలన తీర్పు
- మరో ఇద్దరికి రూ.1500 జరిమానా
- లేదా 3 నెలల శిక్ష - ఇద్దరు నిర్దోషులుగా విడుదల
- జిల్లా ఎస్‌పికి,విచారణ జరిపిన పోలీసులకు మహిళల అభినందనలు
- 4 నెలల్లోనే దర్యాప్తు పూర్తి - కేసుపై తీర్పు వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు యాసిడ్ దాడి కేసులో స్పెషల్ కోర్టు బుధవారం సంచలన తీర్పు చెప్పింది. ఘటనా స్థల పరిశీలన నుంచి ప్రాసిక్యూషన్‌కు సాక్ష్యాల సమర్పణ వరకు ఏలూరు పోలీసుల నిర్విరామ కృషిని,ఈ కేసుపై జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి దీక్ష, పట్టుదల కారణంగా అతిత్వరగానే ప్రధాన నేరస్తులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిన ఏలూరు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విచారణల స్పెషల్ కోర్టు. ప్రధాన నింధితులు అయిన ఎ-1బోడానాగసతీష్,ఎ-2 బెహోర మోహన్, ఎ-3 బూడిద ఉషా కిరణ్ కు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ కోర్టుతీర్పుచెప్పింది.ఎ-5కి రూ.1500 జరిమానా లేదా 3నెలల జైలు శిక్ష ఎ-4, ఎ-6ని నిర్దోషులుగా విడుదల చేశారు.

**కేసు నేపథ్యం ఈ విధంగా ఉంది :** ఏలూరులోని విద్యానగర్ లో మృతురాలు ఎడ్ల ప్రాన్సికా భర్త పైలి ఆంజనేయులు, 35 సంవత్సరములు, మాల, ప్రైవేట్ డెంటల్ సెంటర్ క్లినిక్ రిసెప్షనిస్ట్ గా పని చేస్తున్నది. ఈ ఏడాది జూన్ 13వ తేదీ న రాత్రి 9.30.గంటలకు ఈ ఘటన జరిగింది. తన చెల్లితో అతిస్నేహంగా ఉండొద్దంటూ బోడా నాగ సతీష్ అనే పెయింటర్ ని మందలించింది.

బాధితురాలుపై కక్ష పెట్టుకుని పక్క ప్లాన్‌తో జూన్ 13వ తేదీన యాసిడ్ దాడి చేసిన సతీష్. మహిళపై యాసిడ్ దాడికి 50వేలతో మోహన్, కిరణ్ అనే కిరాయి వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. 13జూన్ 2023 వతేది రాత్రి ఏలూరు విద్యానగర్లోని బాధితురాలి ఇంటి సమీపంలో ప్రాన్సికాపై యాసిడ్ తో దాడిచేసిన బోడా సతీష్, బెహోర మోహన్, బూడిద ఉషా కిరణ్ అనే వ్యక్తులు కాలిన గాయాలతో ఇంటికి చేరుకున్న మహిళని ఏలూరు ప్రభుత్వఆసుపత్రికితరలించినకుటుంబ సభ్యులు.అర్ధరాత్రి జిల్లా ఎస్‌ఫిడిమేరీ ప్రశాంతి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని,వైద్యులతో మాట్లాడిహుటాహుటిన బాధితురాలికి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌కి తరలించారు.డిజిపి సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి కార్యాలయం నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి అత్యుత్తమ వైద్యం నిమిత్తం తక్షణమే ఎల్ఓసి విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులుపాటుమృత్యువుతో పోరాడిన బాధితురాలు.యాసిడ్ దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రాణాలు విడిచిన వైనంబాధితురాలి మృతితో తల్లిని కోల్పోయిన 7ఏళ్ళ వయసున్న ఆమె కుమార్తె.యాసిడ్ దాడిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి- ఘటన సమాచారం తెలిసిన నిమిషాల వ్యవధిలో రంగంలోకి దిగిన ఏలూరు డిఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి.హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితురాలికి పరామర్శ - రాత్రి నుంచి తెల్లారే వరకు కంటి మీద కునుకు లేకుండా 3టౌన్ పోలీస్ స్టేషన్లో ఉండి విచారణ చేపట్టిన డిఐజి, ఎస్పీ-క్షేత్రస్థాయిలో విచారణ - ఘటనా స్థలం పరిశీలన జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి - దిశ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు -24 గంటల్లో నిందితుల గుర్తింపు - 48 గంటల్లో అరెస్ట్ - సుమారు 120రోజుల్లోనే నేరస్తులకు శిక్ష ఖరారుఎస్పీ మేరీ ప్రశాంతి ఆధ్వర్యంలో కేసుని ఛాలెంజింగ్ గా తీసుకున్న ఏలూరు పోలీసులు-టౌన్ డిఎస్‌పి ఈ.శ్రీనివాసులు, అప్పటి దిశ ఇన్స్పెక్టర్ ఇంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏలూరు దిశ పోలీసుల నిరంతర కృషి - సాంకేతిక సహకారంతో పలు సాక్ష్యాదారాలు సేకరించిన పోలీసులు - పటిష్టంగా కేసులో వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.శ్రీవాణి భాయ్ - ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవిస్తూ నేరస్తులకుశిక్షవిధించినస్పెషల్‌కోర్టు న్యాయ మూర్తి ఎం. సునీల్ కుమార్ హేయమైన యాసిడ్ దాడి నేరస్తులకు సత్వరమే శిక్ష పడేలా చేసిన ఏలూరు జిల్లా పోలీసు తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా లోకం.

## పనికిరాని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న
# వైసిపి

**- కాపుసేన వ్యవస్థాపకులు హర రామ జోగయ్య**

**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి చేగొండి వెంకట హర రామ జోగయ్య నివాసం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పనికిరాని సంక్షేమ పథకాలు ఇస్తుందని, అమ్మబడి లాంటివి కాకుండా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు రియంబర్స్మెంట్ విధానంపెడితే ఉపయోగమని అన్నారు.సామాన్య మధ్యతరగతి ప్రజలుఅభివృద్ధి, సంక్షేమంలోవాస్తవంగా ఏం కోరుకుంటున్నారో వాటిని రాబోయే జనసేన-టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాలని కాపుసేన రాష్ట్ర వ్యవస్థాపకులు చేగొండి హరరామ జోగయ్య చెప్పారు.సాధ్యమైనంత వరకు ఉచితాలు కాకుండా విద్యా, ఉపాధి పొందేలా, రాబడి ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు విడిగా డబ్బు వేసేకన్నా వివాహ సమయంలో రూ.5 లక్షలు వరకు కట్నం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బిసి రిజర్వేషన్ 24 నుంచి కనీసం 30శాతం పెంచాలని, కాపులకు ఇతర కులస్తులకు ఇబ్బంది లేకుండా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బో నం చినబాబు, చేగొండి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలి

**- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్**

**భీమడోలు,మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సానుకూల దృక్పధంతో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మండ కేంద్రమైన భీమడోలులో బుధవారం నిర్వహించిన మండలస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 107 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అడిషనల్ ఎస్పీ భాస్కరరావు, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాస్ (వాసుబాబు), జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, యంపిపి కె. రామయ్య, భీమడోలు, ఆగడాలలంక, పూళ్ల గ్రామసర్పంచ్‌లు పాము సునీత, బలే రాంబాబు, ధాయం సుజాత, ఏఎంసి చైర్మన్ ఇంజేటి నీలిమ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ స్థానిక సమస్యలకు మండలస్థాయిలోను పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు.

మండలస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీల స్వీకరణ అనంతరం ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాస్(వాసుబాబు) మాట్లాడుతూ మండలస్థాయిలో సమస్యలు త్వరితగతిన పరిష్కరింపబడేందుకు జగనన్నకు చెబుదాం మండలస్థాయి స్పందన కార్యక్రమం ఎంతో దోహదపడుతు ందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మండలస్థాయి స్పందన, జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రజలు ఎంతో మేలు చేస్తాయన్నారు.

# నేడు చేబ్రోలులో జగనన్న ఇళ్ల 'గృహోత్సవాలు'

- సామర్లకోట నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న సీఎం
- ఏలూరు జిల్లాలో తొలివిడతగా 25 వేల 325 ఇళ్ల నిర్మాణాలు పూర్తి
- పాల్గొననున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

**ఏలూరు, మేజర్ న్యూస్:** నవరత్నాలు..పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం లో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల గృహాల నిర్మాణం పూర్తిచేసిన సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తేదీ గురువారం రాష్ట్రస్థాయి కార్య క్రమం కాకినాడ జిల్లా సామర్లకోటలో పెద్దఎత్తున "గృహో త్సవాలు" నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాల్గొని వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ 'గృహోత్సవాలు' ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏలూరు జిల్లాలో జిల్లా స్థాయి కార్యక్రమం ఉంగుటూరు నియోజకవర్గం చేబ్రోలులో గృహ నిర్మాణ శాఖ నిర్వహిస్తున్నది.

ఈనెల12వ తేదీ ఉదయం 10 గంటలకు జగనన్న ఇళ్ళులబ్దిదారు లకు గృహాలను అందజేస్తారు. జిల్లాలో 98 వేల 874 ఇళ్ళు పేదలకు మంజూరు చేయడం జరిగిందని, వీటిలో తొలివిడతగా 25వేల 325 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నా యనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.ఇంతవరకు ఇళ్ల నిర్మాణాల కోసం 664 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింద న్నారు.ఇళ్ల నిర్మాణానికి అదనంగా జిల్లాలోని 72 వేల 106 మంది డ్వాక్రా మహిళలకు అదనంగా రుణ సదుపాయం కల్పించామన్నారు. జిల్లాలో పూర్తి ఐన ఇళ్లను లాంఛనంగా ప్రారం భించుకోవడం జరుగుతుందని, వాటిని లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంద న్నారు.చేబ్రోలులో లేఔట్‌లో 181 ఇళ్ళు మంజూరు కాగా,వాటిలో 90 గృహాలు పూర్తి అయ్యాయని, వాటిని లాంఛనంగా ప్రారంభించుకో వడం జరుగుతు ందన్నారు.కార్యక్రమంలో జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధశాఖల అధికారులు పాల్గొననున్నారు.

# పల్లెల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే 'ముదునూరి'**

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పల్లెల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలం లోని పెదమైన వారిలంక గ్రామ సచివాలయం వద్ద బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉ న్న పేద ప్రజలు అందరికీ ఆరోగ్యం అవసరమని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లాను పెట్టి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. అనంతరం పెదమైన మన లంక గ్రామంలో సుమారు 57 లక్షల రూపాయలు నిధులతో

రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు.గ్రామంలో రూ:27 లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్ ప్రారంభోత్సవం రూ:30 లక్షల రూపాయలు నిధులతో పలు రహదారులకు శంకుస్థాపనలు చేశారు. నియోజవర్గంలో ఎక్కువ నిధులు ఖర్చు చేసి రహదారులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. చినమైనవాని లంక గ్రామం నుండి కేపీ పాలెం మీదుగా పెదమైనవారిలంక గ్రామం వరకు ప్రధాన రహదారి నిర్మాణం కు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసుకున్నామని ఆయన అన్నారు. పెదమైనవారిలంక బీచ్ రహదారి నుండి తూర్పుతాళ్ళు మీదుగా ఎల్బీచర్ల వరకు రహదారి నిర్మాణం కు 20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసుకుని పనులు ప్రారంభించామని ఆయన అన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీలు ఉంగరాల రమేష్ నాయుడు, తిరుమణి దుర్గ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, సర్పంచి కొల్లాటి కనకదుర్గ, చినమిల్లి చంద్రశేఖర్,మైలబత్తుల శ్రీను, వడుగు జనార్ధన్ రావు, తిరుమణిరామకృష్ణంరాజు,మైల తిరుపతిరావు,కొల్లాటి ఏసు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతలకు కెరీర్‌పై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలి

**పాలకోడేరు మేజర్ న్యూస్ :** ఈనాటి యువతులు పెళ్ళి,ఇతర సమస్యల కన్నా కెరీర్ పై దృష్టి పెడుతున్నారని, తల్లిదండ్రులు కూడా ఆ దిశగా ప్రోత్సహించి, బాగా చదివించాలని పంచాయతీ బోర్డ్ మెంబర్ సోము దుర్గా భవాని వుద్భోధించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భం గా శృంగవృక్షంలో జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగావుంచాలని, వాటి వల్లనే చెడి పోతున్నారని, ప్రతీ రోజూ కొద్ది సేపు తల్లిదండ్రులు మాట్లాడుతూ వుండాలని అన్నారు. ఈ సభలో సచివాలయం కార్యదర్శి లక్ష్మీదేవి, విఆర్ఓ భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువ మోర్చ జిల్లా అధ్యక్షులుగా నాగ సురేష్

**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా బీజేపీ యువ మోర్చ అధ్యక్షులు గా నియమితులైన అదపాక నాగ సురేష్ భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ బీజేపీ ఏలూరు జిల్లా యువ మోర్చ అధ్యక్షులు గా అదపాక నాగ సురేష్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నాగ సురేష్ మాట్లాడుతూ నన్ను యువ మోర్చ అధ్యక్షులు గా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్‌కి, యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణకి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి,రాష్ట్ర ఉపాధ్యక్షులుకోడూరి లక్ష్మీనారాయణకి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తపన చౌదరికి ధ్యవాదములు తెలియచేస్తున్నామన్నారు. బీజేపీ యువ మోర్చ జిల్లా లో బలపడడానికి నిర్విరామంగా కృషి చేస్తానని తెలియచేశారు. తనకు సహకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవం

పాలకొల్లు,మేజర్న్యూస్ : స్థానిక వీవర్స్ కాలనీ నందు గల జివి ఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలిక ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది కర్ర జయ సరిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 11 నిర్వహించబడుతుందని. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను. అనర్థాలను నివారించి. వారి హక్కుల ను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవం ని ప్రకటించింది. అనంతరం విద్యార్థులకు చాక్లెట్. బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ సాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు సామర్లకోట నుండి వర్చువల్‌గా గృహాలు ప్రారంభం

- ప.గో.జిల్లాలో 40,032 వేల జగనన్న ఇళ్లు నిర్మాణాలు పూర్తి
- దువ్వ నుంచి హాజరుకానున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

**తణుకు, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా జగనన్న లేఅవుట్లలో 40,032 వేల ఇళ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, వాటిలో తొలివిడతగా 298 గృహోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా 30 లక్షల ఇళ్ళు మంజూరు కాగా, నిర్మాణాలు పూర్తయిన ఐదు లక్షల ఇళ్లను కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం వర్చువల్ గా ప్రారంభించనున్నారని తెలిపారు. తణుకు మండలం దువ్వ జగనన్న లేఅవుట్ నుంచిజిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారన్నారు. జిల్లాలో 92,843 ఇల్లు మంజూరు కాగా40,032 ఇళ్లు పూర్తి అయ్యాయని, 52,811 వేల ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నట్లు ఆమె తెలిపారు. తణుకు మండలం దువ్వ లేఅవుట్‌లో 682 ఇళ్లు మంజూరు కాగా, 298 ఇళ్లను విద్యుత్, తాగునీరు, మరుగు దొడ్లు, ఇంకుడు గుంటలు మొదలైన అన్ని వసతులతో గృహోత్సవాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభానికి సిద్ధమైన 40,032 వేల ఇళ్లను అన్ని నియోజక వర్గాలలో త్వరలో గృహోత్సవాలు చేయనున్నట్లు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆ ప్రకటనలో తెలిపారు.

## కనకదుర్గమ్మకు సత్య టెక్నాలజీస్ అధినేత కర్రి సుబ్బారెడ్డి దంపతులు వెండి చీర బహుకరణ

**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** పెనుమంట్ర గ్రామానికి చెందిన హైదరాబాద్ అమీర్‌పేట సత్య టెక్నాలజీస్ అధినేత కర్రి సుబ్బారెడ్డి, శాంతి పెనుమంట్ర గ్రామదేవత కనకదుర్గ అమ్మవారికి ఆరు లక్షల రూపాయలు విలువ చేసే వెండి చీర బహుకరించారు, సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులందరికీ అమ్మవారి కృపాకటాక్షులు కలగాలని శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానం చైర్మన్ తమనంపూడి సాయి నారాయణరెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ వెండి చీర అలంకరణ ఈనెల14వతేదీశనివారం ఉదయం అమ్మవారిని వెండిచీరను అలంకరణ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుడా చైర్మన్, ఆచంట నియోజవర్గ పరిశీల కురాలు మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్ సీపీ యువనాయకులు చెరుకువాడ నరసింహారాజు (నరేష్ ) పాల్గొని అమ్మ వారిని దర్శించుకుంటారని తెలిపారు, కర్రి సుబ్బారెడ్డి దంపతులకు దేవస్థానం పాలకమండలి సభ్యులు పెనుమంట్ర వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అమృతం వనంకు మట్టి కలశాలు : బిజెపి నేత తాతాజీ

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** కేంద్రం ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు చేయబోయే అమృతం వనంకు తాడేపల్లిగూడెంలో సేకరించిన మట్టి కలశంలను బిజెపి నరసాపురం జిల్లా ఇంచార్జి మాలకొండయ్య , తాడేపల్లిగూడెం అసెంబ్లీ ఇంచార్జి ఈతకోట తాతాజీగార్ల ఆధ్వర్యములో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు కోట రాంబాబు, పెద ప్రోలు వీరాభువులు, నరిశే సోమేశ్వరరావు , ముప్పిడి సురేష్ రెడ్డి , రామగాని సత్యనారాయణ , పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కోట రాంబాబు ఇంటి నుండి కలశాలతో నడుచుకుంటూ హౌసింగ్ బోర్డు వినాయక గుడి వరకు భారత్ మాత కీ జై, మన మట్టి , మన దేశం , స్వాతంత్ర అమర వీరు లారా జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ఈ రోజు వినాయకుడి గుడిలో పూజచేయించిఢిల్లీపంపడం జరుగుతుందని తెలిపారు.

## 16 నుండి ఈవిఎంలను తనిఖీ చేయవచ్చు

**- రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొనాలి : జిల్లా కలెక్టర్**

**భీమవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్ జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బందితో ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్ ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల పరిశీలన ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని, జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు వారి ప్రతినిధులను నామినేట్ చేయాలనీ తెలిపారు. ఎఫ్.ఎల్.సి కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశిత లే అవుట్ ను డిజైన్ చేసిందని, దాని ప్రకారంగానే జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సుబ్రహ్మణ్యం నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, భీమవరం ఆర్డీవో దాసి రాజు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి బి.లోకేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, సహాయం నోడల్ అధికారి వివి రామారావు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**భీమవరం, మేజర్‌న్యూస్ :** భీమవరంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ఆర్కిటెక్చర్ బృందం.స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ స్థలానికి సంబంధించిన మ్యాపులను రాష్ట్ర ఆర్కిటెక్చర్ బృందం జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి వివరణ అడిగి తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణాలకు డిజైన్లు సిద్ధం చేయడం జరిగిందని వారు తెలిపారు. త్వరలో సాయిల్ టెస్ట్ చేసి నిర్మాణాలకు ప్రతిపాదించడం జరుగుతుందని ఈ సందర్భంగావారు తెలిపారు.ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో దాసిరాజు,జిల్లా ఆర్‌అండ్‌బి అధికారి బి.లోకేశ్వర రావు, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లకు పోలీసులు కౌన్సిలింగ్

**కైకలూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, డిఎస్పీ శ్రీనివాసులు ఆదేశాలపై కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు, టౌన్ ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, వరల్డ్ కప్ క్రికెట్ నిర్వహిస్తున్న నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతములో క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.కౌన్సిలింగ్‌నుపోలీస్‌అధికారులు నిర్వహించి నారు. ఈసందర్భంగా కైకలూరు సిఐ మాట్లాడుతూ, క్రికెట్ బెట్టింగ్ పాల్పడి అనవసరముగా అప్పులపాలు అవ్వవద్దని జూధాలకు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతా యని, మీరు గ్రహించాలని, క్రికెట్‌ను ఒక క్రీడగా భావించి ప్రతి ఒక్కరూ ఆనందించాలి తప్ప, క్రికెట్‌ను ఒక క్రీడగా చూడాలి తప్ప జుదా క్రీడగా భావించరాదని,జూధానికి పాల్పడిమీజీవితాలనునాశనం చేసుకోకూ డదని గతంలో బెట్టింగ్ పాల్పడిన వారందరికీ కౌన్సిలింగ్ నిర్వహించిన కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు,ఎస్సై , సిబ్బంది పాల్గొన్నారు.

## 18న ఉపాధి హామీ పై సదస్సు

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం – పని దినాలు, వేతనాలు పెంచుకుందాం అనే అంశంపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అక్టోబర్ 18 వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు ఆర్ఆర్ పేటలో గల కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఉపాధిహామీచట్టాన్ని కాపాడుకుం దాం –పని దినాలు, వేతనాలు పెంచుకుందాం అని అంశంపై రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం ఆల్ ఇండియా నాయకులు ఎంపీ శివదాసు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, మంతెన సీతారాం , సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, వి శివ నాగరాణి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని కల్పించాలని, 600 రూపాయలు వేతనంగా ఇవ్వాలని, ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా వర్తింపచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అందరికీ సంపూర్ణ ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష : గుడాల గోపి

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలం కాపవరం గ్రామంలో అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలి అని ఉద్దేశ్యంతోరాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పాలకొల్లు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా చూస్తూ పేదప్రజలు పథకాలు అందిస్తుందని, ఎన్నికల్లో నవరత్నాలు ప్రకటించినప్పటికీ వాటికి మించి అనేక పథకాలు మేనిఫెస్టోలో లేనివి కూడా అమలు చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టారని అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం దగ్గులూరు లో మెడికల్ కళాశాల 470 కోట్ల రూపాయలతో నిర్మించడం, ప్రాజెక్టులను, అలాగే పేదవారికి నివాస గృహాలు నిర్మించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్,టీటీడీ బోర్డ్ మెంబర్ మేకా శేషుబాబు , సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు ,మాజీ డిసిఎం.ఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ ,జడ్పిటిసి నడపాన గోవిందరాజులు నాయుడు,ఎంపీపీచిట్టూరి కనక లక్ష్మి,విల్సాన్,మండల కన్వీనర్ మైలబత్తుల మైఖిల్ రాజు, వైస్ ఎంపీపీ

నాగేశ్వరావు,కన్వీనర్ పార్థి వెంకటరత్నం ఎంపీటీసీ ఉమ శైలజ ,వాలమర్రు గ్రామ సర్పంచ్ గంట సత్యనారాయణ , సొసైటీ అధ్యక్షులు వెంద్ర సింహాచలం, గ్రామ అధ్యక్షులు కట్టా హనుమంతు , సచివాలయం కన్వీనర్ పాలపర్తి నాగేశ్వరావు , వెంద్ర నారాయణ గ్రామ సర్పంచ్‌లు ,పెద్దలు వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా 'బ్రో- ది అవతార్', ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!

ఏలూరు,మేజర్న్యూస్: ఆసక్తికరమైన సీరియల్స్‌తో పాటు వినోదభరితమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో మీ ముందుకు రానుంది. మెగా హీరో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో– ది అవతార్' ను అక్టోబర్ 15, ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా అందించేందుకు సిద్ధమైంది.

ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులను మరో సర్ ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్

కల్యాణ్ భారీ కటౌట్ను ఆవిష్కరించింది.కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుంది.

ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొందించారు. పవన్ స్టార్ పవర్ ప్యాక్డ్ యాక్టింగ్తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.ఈ సినిమాలో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లతో పాటు ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారు. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా రానున్న బ్రో సినిమాను మీరూ మిస్సవకండి!

# జనసేనలో 50మంది ఆరుగొలను వైసీపీ నాయకుల చేరిక

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుంచి చిక్కల వెంకన్న కుటుంబ సభ్యులు వారి సన్నిహితులు 50 మందికి పైగా జనసేన ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ వారి తనయులు రాజేష్ సమక్షంలో జనసేనలో చేరారు. వీరి ఇరువురు ప్రతి గుమ్మం వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసే దుర్మార్గపు పరిపాలన గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికలలో జనసేన ప్రభుత్వాన్ని ఎన్నుకొని పవన్ కళ్యాణ్ నీ సీఎం చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రజలను కోరారు.అనంతరం అడపా ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆరుగొలను గ్రామంలో జనసేనకు అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో బొలిశెట్టి శ్రీనివాస్‌ని ఎన్నుకోవాలన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ప్రజలను తుంగలోకి ముంచారని గొంతు విప్పి ప్రశ్నించే వారందరి మీద తప్పుడు కేసులు బనాయించి వారి ఇంటి సభ్యులపై ఒత్తిడి చేసి రాజకీయాలకు దూరంగా ఉండేలా చేస్తున్నారని ప్రస్తుత కలుషిత రాజకీయాలను కడిగిపారేసేందుకు పవన్ కల్యాణ్ ని సీఎం చేసే విధంగా జనసేన పార్టీ అరుగొలను గ్రామంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో ప్రతీచోట అంకిత భావం ఉన్న కార్యకర్తలు

జనసేనకు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, ఆరుగొలను గ్రామ అధ్యక్షులు అడపా వీరన్న, గ్రామ సర్పంచ్ పీతలబుచ్చిబాబు,రూరల్ మండలం ఉపాధ్యక్షు లు రత్తయ్య మండల కమిటీ సభ్యులు, చిక్కాల రామానాయుడు, చిక్కాల వెంకన్న ముసలి నాని, మాన్యం వెంకటరత్నం, పురేటి శ్రీరామ్, గోపిరెడ్డి రాంబాబు, గోపిరెడ్డి రాము, భయ్యా ధనరాజు, కట్టా సోమరాజు, వీరమల్లు నాగరాజు మరియు తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం ఆరోగ్య సురక్ష

పాలకోడేరు, మేజర్ న్యూస్ : దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతు న్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ఆరోగ్యాకరంగా ఉంటుంది అని డీసీసీబీ చైర్మన్ పీవీల్ నరసింహారాజు అన్నారు. శృంగవృక్షం సచివాలయం 2 లో మండల ప్రజా పరిషత్ స్కూల్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దకే పథకాలతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం పెట్టి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వనికే దక్కుతుంది అన్నారు. ప్రైవేట్ వైద్యం ఖరీదు అయిన నేపథ్యంలో గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి ఉచితంగా ముందులు అందజేయటం జరుగుతు ది అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను గ్రామాల్లో ప్రజలు సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు వైసీపీ నాయకులు కలిదింది కృష్ణరాజు ఉప సర్పంచ్ ఆనందం రాజు మహిళా వైసీపీ నాయకురాలు కటిక శ్రీదేవి ఉండి ఏఎంసీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గునుపూడి పాండురంగరావు వైద్య సిబ్బంది ప్రజలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి

**- వామ పక్ష పార్టీల డిమాండ్**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** సర్దు బాటు, ట్రూఅప్ తదితర పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం పెంచు తున్న అదనపు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని సీపీఐ,సీపీఎం, సీపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీలు డిమాండ్ చేశారు. బుదవారం ఉదయం సీ.పీ.ఎం, సి.పి.ఐ, సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీలు ఆధ్వర్యంలో ఏలూరు తంగేళ్ళ మూడి సెంటర్ లో ప్రజల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య , సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సీపీఎం ఏలూరు కార్యదర్శి పి కిషోర్, సీపీ ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బద్ద వెంకట్రావు లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2020 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. దానిని దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయక ముందే మన రాష్ట్రంలో వైసీపీ అమలు ప్రారంభం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, నాయకులు బి జగన్నాధరావు, ఎం ఇసాక్, ఎస్.సత్య నారాయణ,జికోటేశ్వరరావు , బొత్స సింహాచలం, అల్లం వెంకటేశ్వరావు, ఇజ్జాడ దుర్గారావు, మీసాల సత్యనారాయణ , సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, నాయకులు ఎర్ర వెంకటేశ్వరావు,బల్ల కనకదుర్గరావు, బుగ్గల ప్రభాకర్, మావూరివిజయ,అడ్డాగార్ల ఇందిరా,కొండేటి బేబీ, సి.పి.ఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీజిల్లా నాయకులు,కాకి,నాని, క్రాంతి, పల్లి గంగరాజు,గుంజే వెంకటేశ్వరరావు, జి.జనార్ధన్, పి.చిన్న అప్పారావు,ఈ.బాబు, నరిపల్లి. బుజ్జి, కారణం .రాజు.కొండా, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలెంలో పొలంబడి

**పెదవేగి మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలంలోని అమ్మపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని ప్రియాంక ఆద్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామభద్రిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ వరిలో మానుపండ్లు తెగులు నివారణకు నాటీవో మందు అంకారం ఏర్పడే దశలో పిచికారి చేసుకోవాలని తెలియ చేశారు.ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ ఫణికుమార్ మాట్లాడుతూ వరిలో వచ్చే పొడ తెగులు నివారణకు హెక్సాకొనాజోల్ 2ఎంఎల్ లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని దోమ నివారణకు పెక్సలోన్ పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందిచందుసత్తిబాబు వారి పొలంను కూడ సందర్శించారు.

## చోరీకి గురైన 112 గ్రాముల బంగారం స్వాధీనం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రాజమండ్రి రైల్వే డిఎస్పి నాగేశ్వరరావు, భీమవరం రైల్వే సీఐ శంకర్రావు ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఎస్సై హరి బాబు తన సిబ్బంది, ఆర్పిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో 112 గ్రాముల బంగారం రికవరీ అయినట్లు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై తెలియజేశారు. గత కొంతకాలంగా రైలుబళ్ళల్లో మహిళల మెడలో బంగారు వస్తువులు అప్రయించే ఒక ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారించగా 6 లక్షల 72 వేల రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు రికవరీ అయినట్లు హరిబాబు తెలియజేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన 25 సంవత్సరాల బాల తండ్రి జోసెఫ్ నిడదవోలు ప్రాంతంలో బసివిరెడ్డి పేటలో నిన్న మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని విచారించినట్లు ఒక ప్రకటనలో హరిబాబు తెలియజేశారు. చోరీ సొత్తు మొత్తము రికవరీ చేసి పద్దాయిని ఈరోజువిజయవాడలోని ఏడవ ఎజెఎఫ్‌సిఎం కోర్టు నందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని హరిబాబు తెలియజేశారు.

# హక్కులు, చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

**– బాలికలకు జెసి లావణ్య వేణి, ట్రైనీ కలెక్టర్ కుమారి శ్రీ పూజ హితవు**

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం' కార్యక్రమం మహిళా అభివృద్ధి శిశుసంక్షేమశాఖ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయం ఏలూరు జిల్లా వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పొలసానిపల్లి భీమడోలు మండలంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అయిన బి. లావణ్య వేణి, బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు వారి హక్కులను చట్టాలను ఆరోగ్య సంరక్షణ న్యూట్రిషన్ విషయాలపై అవగాహనను కలిగి ఉండాలని బాగా కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఏలూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ కుమారి శ్రీ పూజ, మాట్లాడుతూ బాలికలు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి తమను తాము సంరక్షించుకోవాలని నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని బాలికలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ ఫర్ రైట్స్ మెంబర్ అయినటువంటి డాక్టర్. జె. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత సామాజిక అభివృద్ధి పెంపొందించుకోవాలని సెల్ఫ్ డిఫెన్స్ ను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత ఇన్చార్జ్ అధికారి కె. విజయలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్. సి.హెచ్. సూర్య చక్రవేణి, ఎన్. సంజీవరావు, డి. సి. ఓ. రెసిడెన్షియల్, ఎ.డి. డిజేబుల్ వెల్ఫేర్ ప్రభాకర్, సి. డబ్ల్యూ .సి. చైర్ పర్సన్ బి. రిబ్కారాణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. పద్మావతి, క్రాఫ్ ఎన్జీవో కోఆర్డినేటర్ రవి డిఎన్. రత్నం ఈ.వో (డి ఎం అండ్ హెచ్ ఓ), గురుకుల పాఠశాల టీచర్లు సిబ్బంది , డిసిపియు, చైల్డ్ లైన్ సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ ఎస్సే రైటింగ్ ప్రివెన్షన్ ఆఫ్‌చైల్డ్ మ్యారేజెస్ ఎలక్యూషన్లలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు జాయింట్ కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ ఎస్పిపిఆర్ మెంబర్ వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా విన్నర్ ఆఫ్ స్టేట్ లెవెల్ జగనన్న ఆణిముత్యాలు అండ్‌వన్‌ఆఫ్‌దిమెంబర్‌ఇన్ యూ.ఎస్.ఏ విజిటెడ్ ఏపీ టీం అయిన కుమారి. డి.జోష్నకు జాయింట్ కలెక్టర్ సన్మానం చేశారు.

## ప్రభుత్వ కళాశాలకు ఎల్.వి.ఆర్. దాతృత్వం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీపీడీసీ సభ్యులు ఎల్. వెంకటేశ్వరరావు వారి శ్రీమతి మోనాకుమారి పుట్టిన రోజు సందర్భంగా ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పదివేల రూపాయల విలువైన నాలుగు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు.ఈ సందర్భంగా కళాశాలప్రిన్సిపల్‌డాక్టర్‌గుత్తాగిరిబాబు ఎల్.వెంకటేశ్వర రావు వారి భార్యను అభినందిస్తూ విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలకల్పనకు దాతలు ముందుకు రావాలని అన్నారు.ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెబి రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.అజయ్ కుమార్, వివిధ విభాగాల అధ్యాపకులు డా.ఎం.విజయ్ కుమార్,ఎస్.పరమేశ, డా.ఎంరాంబాబు, ఎం.కృష్ణచైతన్య తదితరులు ఎల్.వి.ఆర్. దంపతులను అభినందించారు.

## బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌పై అవగాహనకు పోటీలు

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** గోపాలపురం గ్రామ శివారులో గల ఎన్. ఆర్. ఐ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ స్టాండర్డ్స్‌డే డైరెక్టర్ బిఐఎస్ ప్రమాణాలపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సెమినార్, క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వినోద అతిథిగా ,బిఐఎస్ జే యం,స్టాండర్డ్స్ ఆఫీసర్ డి. కృష్ణ వీర్ వర్మ, బిఐఎస్ ఆఫీసర్ వి. రాంబాబు నాయక్, కళాశాల ఛైర్మన్ డా, రావి వెంకట్రావు, ప్రిన్సిపాల్ డా,సి. నాగ భాస్కర్ మాట్లాడుతూ బిఐఎస్ అనే సంస్థ భారతదేశంలోని వివిధసౌకర్యాలు , సేవలకు నాణ్యమైన బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగాఅకడమిక్ డైరెక్టర్ డా.జి. సాంబశివరావు , డైరెక్టర్ రోశయ్య ,కళాశాల స్టాండర్డ్ క్లబ్స్ ఇంచార్జీ ఆర్ . విజయ కృష్ణ , స్టాండర్డ్స్ క్లబ్ – 3 కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ల. గోపాలకృష్ణ , స్టాండర్డ్స్ క్లబ్–2 కో ఆర్డినేటర్ జి. దేవానందుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు స్టాండర్డ్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యసదుపాయం

**– ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు**

**భీమడోలు, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యసదుపాయం అందించాలన్నది సీఎం జగన్ ఆకాంక్ష అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు.బుధవారం భీమడోలు మండలం పోలసానిపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే వాసుబాబు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అందుతున్న వైద్యసేవలను గురించి ఎమ్మెల్యే వాసుబాబు డాక్టర్లను అడిగి తెలుసుకుని, వచ్చే రోగుల పట్ల ప్రేమతో మెలగాలని ఎమ్మెల్యే వైద్య సిబ్బందిని కోరారు. అధికారులకు పలు సూచనలు చేసారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వాసుబాబు పిలుపునిచ్చారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ షేక్ రహేమా బేగం హసేనా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా రాంప్రసాద్

**కైకలూరు, మేజర్ న్యూస్:** బీజేపీ జిల్లా బాధ్యతలలో బాగంగా కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ ని, కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులుగా ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ బుధవారం ప్రకటించారు. నియమించారని ఒక ప్రకటనలో తెలిపారు. కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ రాంప్రసాద్ రాజకీయ ప్రస్తావన 1987లో సాధారణ కార్యకర్తగా భారతీయ జనతా పార్టీలో చేరి, పార్టీలో క్రమశిక్షణగా క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ ఎన్నో ఉద్యమాలు చేస్తూ 2000 కి. ముందు ఏవిధమైన పొత్తులు లేకుండా కలిదిండి మండలం లో బీజేపీ ఎంపీటీసీ నీ,2002లో మండవల్లి గ్రామ పంచాయతీ లో వున్న ఓకే ఒక్క వార్డ్ సభ్యుడు అయిన పడమటి గణేష్ బాబు నీ, ఉప సర్పంచ్ చేయటం లో కీర్తి కీలక పాత్ర పోషించారు. 2000 సంవత్సరంలో కైకలూరు నియోజకవర్గం బి జె వై ఎం కన్వీనర్ గా 2001.లో ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి గా,2002 లో జిల్లా అధ్యక్షులు గా 2005 లో ఉమ్మడి కృష్ణా జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి గా 2022 నుండి కిసాన్ మోర్చా జిల్లా పార్టీ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2005 లో బీజేపీ అభ్యర్థిగా కైకలూరు జెడ్‌పిటిసి గా, 2013లో కైకలూరు గ్రామ సర్పంచ్ గా పోటీలో ఉన్నారు. అలాగే2019 లో కైకలూరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినారు. రాంప్రసాద్ మాట్లాడుతూ, నా పట్ల విశ్వాసంతో నన్ను జిల్లా అధ్యక్షులుగా నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్‌కి, బిజెపిరాష్ట్రప్రధాన కార్యదర్శి సీతారామాం జనేయ చౌదరికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మి నారాయణకి, నా వెన్నుచరచి అనునిత్యం నన్ను ముందుకు నడిపించిన ప్రతి మిత్రునకు ప్రతి నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.

## మున్సిపాలిటీలో వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం నందలి సచివాలయములలో ఖాళీగా ఉన్న 9 వార్డు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. ఒ సి జనరల్ –3, ఒ సి ఉమెన్ – 2, యస్ సి జనరల్–1, యస్ సి ఉమెన్ –1, బి సి (బి )– జనరల్–1, ( బి సి బి )–ఉమెన్ –1 ఎంపిక నిమిత్తం ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆసక్తి గల అభ్యర్థులు ది: 10–10–2023 నుండి ది :15–10–2023 సాయింత్రం 5 గంటల లోపుగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు దారు కనీసము పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణుడై ఉండవలెను.ది: 10–10–2023 తేది నాటికీ 18 సంవత్సరములు నిండినవారై 35 సంవత్సరములు దాటని వారై ఉండాలి. అభ్యర్థులు నరసాపురం మునిసిపాలిటీకి చెందినవారై ఉండాలి. నిబంధనల ప్రకారము రిజర్వేషన్లు వర్తిస్తాయి.అర్హత కలిగిన దరఖాస్తు దారులకు మునిసిపాలిటీ కమిటీచే మౌఖిక పరీక్ష నిర్వహించి అభ్యర్థలు ఎంపిక చేయబడుతుందని కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలనిఆయన తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యం

**– ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి**

**పెదవేగి మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్య సంరక్షణ జగనన్న ప్రభుత్వం లక్ష్యం అని దెందులూరు ఎమ్మెల్యే కొట్టారు అబ్బాయి చౌదరి అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామాల్లో పేద ప్రజలు సద్వినియోగపరచుకోవాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తిస్థాయి ఆరోగ్యాన్ని అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పం అన్నారు

అన్ని వర్గాల ప్రజలు ఈ పథకం ద్వారా అందించే వైద్య సేవలు ఉపయోగించుకోవాలన్నారు. వేగివాడ గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి బుధవారం సందర్శించి, అక్కడి డాక్టర్లతో మాట్లాడి క్యాంపు పురోగతి తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలను వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా చూడాలని సంబంధిత వాలంటీర్లు మరియు ఏఎన్ఎంలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయమే శరణ్యమం : డిపిఓ

**పాలకోడేరు, మేజర్ న్యూస్ :** విచ్చలవిడిగా పెరుగుతున్న రసాయనిక ఎరువులు వాడకాన్ని నియంత్రించేందుకు సేంద్రియ వ్యవసాయమే శరణ్యమని జిల్లా పంచాయతీ అధికారి జి . వి.కె.మల్లిఖార్జునరావు అన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి సారిగా పాలకోడేరు మండలం లోని గొరగనమూడి గ్రామపంచాయతీ లోని రైతు భరోసా కేంద్రం లో ఆర్గానిక్ వర్మి కంపోస్ట్ ఎరువులను తయారు చేసి విక్రయ కేంద్రాన్ని డి పి ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1960 ప్రాంతంలోఆహార కొరతను అధిగమించేందుకు ఆధునిక వ్యవసాయ విప్లవాన్ని అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మురళి గంగాధరరావు, గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామ రాజు, ఉపసర్పంచ్ గూడూరు ఆంజనేయులు, డిపిఆర్‌సికో ఆర్డినేటర్ ఎడ్వర్డ్, పంచాయతీ కార్యదర్శి పోలయ్య, రైతులు పాల్గొన్నారు.

## 20 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నా రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో 20 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బీవి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తల సేమియా, సికిల్స్ ఎనీమియా వ్యాధి చిన్నారులు నెలకు రెండునుంచిమూడుసార్లు రక్తం ఎక్కించుకోవలసి వస్తుందని, కాబట్టి స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి తల సేమియా చిన్నారులను చిన్నారులను ఆదుకోవాలనికోరారు. మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రతి వారం తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి రోజున ఉచిత భోజనం ఏర్పరుస్తున్నారని అన్నారు. ఈరోజు తలసీమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 50 మందికి మానవత ట్రెజరర్ అల్లూరి మోహిని ఏర్పాటు చేశారని అన్నారు.ఈకార్యక్రమంలోజిల్లారెడ్క్రాస్ కార్యదర్శి కేబి సీతారాం,డాక్టర్ఆర్ఎస్ఆర్కేవరప్రసాదరావు, అల్లూరిమోహిని, కడియాల కృష్ణారావు, మేతర అజయ్ బాబు, సాయి సుధా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల 'ఆరోగ్య' సంరక్షణ కోసమే జగనన్న 'సురక్ష'

**– రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు**

**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలం లోని శేరేపాలెం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జరిగిన జగన్ అన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ ను బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరిశీలించారు. వైద్యము పొందటానికి వచ్చిన పేషెంట్లతో ఆయన మాట్లాడారు జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించే మెడికల్ టెస్ట్ లో మెరుగైన వైద్య అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేసి ప్రభుత్వ ఖర్చుతో పూర్తిగా వైద్యం చేయించడంజరుగుతుంది అన్నారు.

ముందుగా శేరేపాలం గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు శేరే పాలెం. పంచాయితీ నౌడూరు వారి రూ:20, లక్షలతో నిర్మించిన సిమ్మెంటు రహదారి, శేరేపాలెంలో రూ:21.80. లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రమును ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ:60, లక్షల జలజీవన్ మిషన్ ఫేస్ టు నిధులతో ఓ హెచ్ ఆర్, పైపులైను నిర్మాణము చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. మొగల్తూరు నుండి నవుడూరు కొప్పరు కాలువ గట్టు శేరేపాలం ఇంటర్నల్ రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కోటి రూపాయలు నిధుల ఖర్చు తో స్కూలును అభివృద్ధి చేయటం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమణి బాబ్జి,సర్పంచ్ తణుకుల మునీశ్వరరావు, వైస్ ఎంపీపీ కైలాసుబ్బారావు,కర్రీ ఏసుబాబు, గూడూరి మావుళ్ళు, తన్నేటి గిరి, రేవు నారాయణమూర్తి, కొత్తపల్లి బాబీ ,పాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పంచ గ్రామా రెడ్డి సేవా సంఘం 607వ రోజు అన్నదానం

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు పంచ గ్రామా రెడ్డి సేవ సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత ఫౌండేషన్ ట్రస్ట్ 607 వ రోజు దిగ్విజయంగా నడుస్తుందని పంచ గ్రామాల రెడ్డి సేవ సంఘం అధ్యక్షులు కోనాల చంద్రశేఖర్ రెడ్డి (ఆచారి) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దాత రూ.15 వేలు చెల్లిస్తే ఈ సంఘం ద్వారా ఒక పేద వ్యక్తికి సంవత్సరం పాటు భోజన సదుపాయం కల్పించడానికి సరిపోతుంది అని తెలిపారు. ఇంకా దాతలు ఉంటే సహకరించగలరని కోరారు, రెడ్డి సేవా సంఘం కార్యదర్శి గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం తణుకు సూర్య నర్సింగ్ హోమ్ డాక్టర్ కర్రీ సూర్య ప్రభ పుట్టినరోజు సందర్భంగా పేదవారికి అన్నదానం దుప్పట్ల పళ్ళు పంచిపెట్టారు, పెనుగొండ వివేక బాల భారతి స్కూల్ కరస్పాండెంట్ తేతలి సుబ్బరాయలరెడ్డి, పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కు సహకరించారు, ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం కమిటీ సభ్యులు నల్లిమిల్లి వివేకానంద రెడ్డి, కర్రీ కృష్ణారెడ్డి, ఎం. రమేష్ రెడ్డి, పడాల వీర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిధి వడ్లమాను గ్రామములో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు పాల్గొని, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లగాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్క కుటుంబం అనారోగ్యంతో బాధపడకూడధు అనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు.

స్థానిక ఎంపీటీసీ సభ్యులు రాణి మేకల సత్యనారాయణ (లాయర్ ) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల సూత్రం లక్ష్మి కుమారి, డిప్యూటీ తహసిల్దార్ జి పవన్ కుమార్,పంచాయతీ కార్యదర్శి షేక్ మిర్జావలి, వీఆర్వో నాగరాజు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది,వార్డు మెంబెర్స్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్

**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గట్టుపై వేంచేసియున్న శ్రీ వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారిని బుధవారం నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తన పుట్టినరోజు సందర్భంగా దర్శించుకున్నారు. ఆలయ శ్రీ వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు వేదాంత శేషుబాబు బృందం వేద మంత్రోచ్చారణతో స్వామి వారి దుశాలువా తో ఎమ్మెల్యే ప్రతాప్ ను సత్కరించారు.

తదనంతరం ఆలయ ఆవరణలో వైసిపి నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ గోళ్ళ అనూష ఇస్సాకు, జడ్పీసీ సభ్యులు పిన్ని బోయిన వీరబాబు, మండల వైసీపీ కన్వీనర్ పల్లగాని నరసింహారావు, మండల జెసిఎస్ కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్, గ్రామ సర్పంచులు కె వి ఎస్ ఎస్ దిలీప్ కుమార్, అత్తి మురళి, వేము రాజు, లింగవరపు రమేష్, ఆర్ సురేష్ కుమార్, పిఎఎస్‌సి బ్యాంకు చైర్ పర్సన్ లు, ఎంపీటీసీలు, నక్కన బోయిన శ్రీమన్నారాయణ (పండు), చిమట శ్రీనివాసరావు, షేక్ ఆశిక్, జుబేర్,నూజివీడు సోషల్ మీడియా కన్వీనర్ వాకసకేశ్వరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.